# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఎప్రియల్ : 02 బుధవారం సంపుటి : 29 సంచిక : 76




2 లో

## మాజి ఎమ్మెల్యే అన్నా ను ఆహ్వానించిన శ్రీశ్రీశ్రీ పట్టాభి రామస్వామి దేవస్థాన కమిటీ సభ్యులు

## నెమలిగుండ్ల రంగస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి




### – ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

అగ్ని న్యూస్, గిద్దలూరు (ఏప్రిల్ 01): రాచర్ల మండలం లోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12 వ తేదీ నుండి 14 వరకు జరగనున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అటవీశాఖ అధికారులు, ఆర్టీసీ, ఆలయ ఈవో, వైద్యాధికారులు, మండల అధికారులు, తెలుగుదేశం నాయకులతో సమీక్ష 2 లో

## నాటు బాంబుల కలకలం...!

– తప్పిన ప్రమాదం...

– అలజడి రేపిన నాటు బాంబు లు




అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 01): స్థానిక ఏకలవ్య కాలనీలో గంజాయి మత్తులో రెండు కుటుంబాల కు చెందిన యువకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసు వర్గాల ప్రకారం ఈ ఘర్షణ లో శంకర్ అనే వ్యక్తి, మరో వ్యక్తిపై నాటు బాంబులతో దాడి చేశాడు. అయితే ఈ బాంబు డాడీ నుండి రెండు కుటుంబాల సభ్యులు తప్పించుకున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో ప్రాణ నష్టం తప్పినట్లయింది.ఈ దాడిలో రోడ్డు పై కింద పడిన నాటు బాంబు ను కొరికి కుక్క మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# దయచేసి రాష్ట్ర ప్రజలను మోసం చేయవద్దు..!

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (ఏప్రిల్ 01) : మీరు మాట్లాడుతున్న మాటలకు చేస్తున్న చేష్టలకు పొంతన లేకుండా పోతుందని ఇటువంటి రాజకీయం రాష్ట్రంలో ఏనాడు ఏ ఒక్క రాజకీయ నాయకుడు చేయలేదని ఇటువంటి రాజకీయాలు దయ చేసి చేయవద్దంటూ ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ట్విట్టర్ వేదికగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ చరిత్రలో దేశ రాజకీయ చరిత్రలో ఇలా మాట మార్చిన రాజకీయ నాయకుడిని ఏనాడు రాష్ట్ర ప్రజలు చూడలేదన్నారు. నాడు తన తల్లిదండ్రులను తిట్టారంటూ తెలుగుదేశం పార్టీపై కారాలు మిరియాలు నూరారని తదనంతరం తెలుగుదేశం పార్టీని నమ్మవద్దు కాపులకు ఆదేశాలు జారీ చేసిన విషయం ఏ ఒక్కరు మరువరన్నారు. అలాగే తాను చేగువేరా శిష్యుడు అంటూ మరో మరు నటన చూపారని ఆయన విమర్శించారు. రాజకీయం నటనవేరు కానీ రాజకీయాన్ని సైతం నటనకు పాటుపడుతున్న ఘనత ఆయనకు మాత్రమే దక్కిందన్నారు. వారు చేసిన తప్పిదాలను తాము ప్రజలకు తెలియజేస్తుంటే తమపైనే అబాండాలు వేయడం పచ్చ మీడియాలో తాను కూడా ఒక పావుగా మారడం నిజంగా దురదృష్టకరమన్నారు.రాష్ట్ర ప్రజల కోసమే తాను పనిచేస్తానని తప్పులు ఎక్కడ జరిగిన తాను ప్రశ్నిస్తానని బరిలో నిలిచి గెలిచిన అభ్యర్థి ప్రస్తుతం జరుగుతున్న జరిగిన తప్పిదాలను ఎందుకు ప్రశ్నించడం లేదంటూ ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో అమలు చేస్తామంటూ అధికారం చేపట్టిన ఏ ఒక్క హామీనైనా చెప్పిన ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు కావడం లేదని



– డిప్యూటీ సిఎం పవన్ పై ఎమ్మెల్యే తాటిపర్తి

ప్రజలకు కూడా అర్థం కావడంలేదని అన్నారు. సుమారు 150 పై చిలుకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటూ బరిలో నిలిచి గెలుపొందారని వాటిపై ప్రశ్నించే సత్తా డీ.సీఎం కు లేదా అంటూ ఆయన అన్నారు. తాను ప్రశ్నించడానికి పార్టీ పెట్టానని తనకు అధికారంతో పనిలేదని తన పార్టీలో ఏ ఒక్కరు అక్రమాలకు పాల్పడిన వారిని ప్రశ్నిస్తానని చెప్పిన నాయకుడు ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అవకతకలపై ఎందుకు నోరు విప్పడం లేదంటూ ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి అన్నారు. రాష్ట్ర ప్రజలకు సైతం వ్యక్తిగతంగా కూడా ప్రశ్నిస్తామన్న పవన్ కళ్యాణ్ పై నమ్మకం ఉందని కానీ ప్రశ్నిస్తామన్న నాయకుడే ప్రశ్నలు మరిచి అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన నాయకుడికి మద్దతు తెలియజేయడం రాష్ట్రప్రజలు జీర్ణించుకోవడం లేదని ఆయన విమర్శించారు.నాయకుడు అనేవారు పదిమందికి ఆదర్శవంతంగా నిలవాలని నమ్ముకుని వచ్చిన నాయకుడికి ప్రజలకు న్యాయం చేకూర్చాలని కానీ ప్రస్తుత పరిస్థితులలో ఇటువంటి కార్యక్రమం రాష్ట్రంలో ఎక్కడా కనిపించడం లేదన్నారు. బాబు చెప్పారు పవన్ కళ్యాణ్ బాబు చేశారు అన్న రీతిలోనే మీ రాజకీయం ఉందంటూ ఆయన విమర్శించారు. నిజంగా రాష్ట్ర అభివృద్ధి సనాతన ధర్మం మీరుకోరుకుంటే అధికారం చేపట్టడానికి ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి మీరు పోరాటం చేయవలసిన సందర్భం 2 లో

## మాజీ ఎమ్మెల్యే అన్నా ను ఆహ్వానించిన శ్రీశ్రీశ్రీ పట్టాభి రామస్వామి దేవస్థాన కమిటీ సభ్యులు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 01): పట్టణం లోని జవహర్ నగర్ కాలనీ నందు కల గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు ని, శ్రీశ్రీశ్రీ పట్టాభి రామస్వామి దేవస్థాన కమిటీ సభ్యులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా వారు శ్రీ మత్ గణపతి సహిత సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర స్వామి వారి శిఖర,కలశ,శిలాధ్వజ నూతన విగ్రహ ప్రతిష్ఠ, మహా కుంభాబిషేక మహోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆహ్వానం పలికిన వారిలో కొప్పుల వెంకటేశ్వర్లు,మట్టం వెంకటేశ్వర్లు నాగరాజు తదితరులు ఉన్నారు.

## నెమలిగుండ్ల రంగస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు త్రాగునీరు, మజ్జిగఅందచేయాలనీ, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, అటవీ శాఖ నుండి భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. స్వామి వారి కళ్యాణం, తెప్పోత్సవం కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, అంబులెన్సు అందుబాటులో ఉంచాలన్నారు అధికార యంత్రాంగం, నాయకులు, సమన్వయంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు.

## దయచేసి రాష్ట్ర ప్రజలను మోసం చేయవద్దు..!

మొదటి పేజి తరువాయి

ఏనాడో వచ్చి ఉందని కానీ మీరు పోరాటాలను సైతం విస్మరిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాజకీయం వేరు నటన వేరు కానీ మీరు మాత్రం రాజకీయాన్ని సైతం నటన వలె భావిస్తున్నారని రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ఏ నాయకుడు ఇటువంటి అరాచక కార్యక్రమాలకు పాల్పడరని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో బాబు చెప్పిన ఏ ఒక్క హామీని అమలు చేయకుంటే తాను ముందుండి అమలు చేయడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చిన మీరు ప్రస్తుతం హామీల అమలులో ఎందుకు వెనుకంజ వేస్తున్నట్లు ఆయన ప్రశ్నించారు. కుల ప్రాతిపదికన ఓట్లు కొల్లగొట్టడమే ధ్యేయం కాదని రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమని అందుకు తగినట్లుగా ప్రభుత్వం సైతం కృషి చేయాలని ఆయన తెలిపారు. నిజంగా కూటమి ప్రభుత్వానికి ముఖ్యంగా ప్రశ్నిస్తామని అధికారం చేపట్టిన నాయకులు ప్రశ్నిస్తే రాష్ట్రంలో ఇటువంటి అరాచక కార్యక్రమాలు జరగవ ని ఆయన సూచించారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి ప్రశ్నించే తత్వం మీ వద్ద ఉంటే నేటి నుండే రాష్ట్ర ప్రజలను మోసం చేసిన నాయకులను ప్రశ్నించాలని ఆయన ట్విట్టర్ వేదికగా సూచించారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం




# పన్ను వసూలులో గిద్దలూరు కు జిల్లాలో మొదటి స్థానం

### - కృషి చేసిన సిబ్బంది, సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన కమిషనర్

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 01): 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆల్ ప్రాపర్టీస్ టాక్స్ కలెక్షన్ లలో డిమాండ్ రూ 4.67 కోట్లు ఉండగా వసూళ్లు రూ 3.42 కోట్లతో 73.37% వసూళ్లు జరిగి గిద్దలూరు నగర పంచాయతీ జిల్లాలో మొదటి స్థానము, రాష్ట్రంలో 17 వ స్థానం సాధించామని కమిషనర్ ఐ శ్రీనివాసులు తెలిపారు. గత ఏడాది కంటే రూ 38 లక్షలు అధికంగా పన్ను వసూళ్లు చేయడం జరిగిందని, వడ్డీ పై 50 శాతం రాయితీ ప్రకటించిన నాటి నుండి రూ.47.27 లక్షలు, చివరి రోజైన సోమవారం ఒక్కరోజే రూ 16.86లక్షలు పన్ను చెల్లించిన గిద్దలూరు నగర పంచాయతీ ప్రజలకు గిద్దలూరు నగర పంచాయతీ కమీషనర్ ఐ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. పన్ను చెల్లింపు దారులు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించడం ద్వారా పట్టణాభివృద్ధి లో భాగస్వాములు అయ్యారని కమిషనర్ అన్నారు. పన్ను వసూళ్లకు అద్భుతంగా కృషి చేసిన అడ్మిన్ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, కలెక్షన్ స్పెషల్ టీమ్ లకు అభినందనలు తెలియజేస్తూ, అలాగే ప్రణాళికాబద్ధంగ ఇంటి పన్ను వసూళ్లు జరిగేలా పర్యవేక్షణ చేసిన రెవిన్యూ అధికారి బివి రంగారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ షేక్ టపా ఖాదర్ వలి, జూనియర్ అసిస్టెంట్ పాలుగుళ్ల ఆది రెడ్డి లకు కమిషనర్ ఐ. శ్రీనివాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్సీ గా ఎన్నికైన సోము వీర్రాజు కు డాక్టర్ ఏలూరి శుభాకాంక్షలు



అగ్ని న్యూస్,అమరావతి (ఏప్రిల్ 01): ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు నేడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఉదయం శాసన మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు పెద్దలు సోము వీర్రాజుకు హృదయ పూర్వక శుభాకాంక్షలు..వారు చేపట్టబోయే ఈ పదవి ద్వారా ప్రజలకు మంచి జరగాలని..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. అంతేకాదు పెద్దల సభలో ప్రజాసమస్యల పరిష్కారం కొరకు సోము వీర్రాజు అనుభవం తోడవుతుందని అన్నారు. గతంలో ఎమ్మెల్సీగా పనిచేసిన ఆయన ఎన్నో ప్రజోపకార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వీర్రాజు లాంటి సౌమ్యులు పెద్దల సభలో ఉండటం ఒక గౌరవమన్నారు. మండలిలో అర్థవంతమైన చర్చ జరిగి వారి ద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నట్టు ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న కృష్ణ కిషోర్ రెడ్డి



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్1): మండలంలోని తిమ్మాపురం గ్రామంలో పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని పెన్షన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బుడత మధుసూదన్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సర్పంచ్ మళ్ళీశ్వరయ్య లు పాల్గొన్నారు .

## పెన్షన్ ను పెంచి ఇళ్ల వద్దే అందించడం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 01): గత ప్రభుత్వం అరకొరగా అందిస్తున్న పెన్షన్ ని ఏకంగా 4000 రూపాయలకు చేసి ఒకటవ తారీఖు నే లబ్ధిదారులకు అందజేయడం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అని టిడిపి నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపుమేరకు మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున మాట్లాడుతూ సంక్షేమానికి సామాజిక భద్రతకు భరోసాని కల్పిస్తూ ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమం నాలుగువేల రూపాయలను అందజేయడం ఎంతో ఆనందదాయకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ,మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకట్ రెడ్డి పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, సీనియర్ నాయకులు కనిగిరి బాల వెంకటరమణమాజీ కౌన్సిలర్ కొప్పుల శ్రీను, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఇబ్రహీం, నాయకులు బంతల పుల్లారావు, ఎం ఎం శర్మ, బిజెపి నాయకులు పివి కృష్ణారావు, శేఖర్ లు పాల్గొన్నారు.

## ఆప్కాస్ రద్దు చేస్తే... కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి




### - సమస్యల పరిష్కారానికై ర్యాలీ, మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 01):ఆప్కాస్ సంస్థను రద్దు చేస్తే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ర్యాలీ, అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల కోసం గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ సంస్థను రద్దు చేయాలని ఫిబ్రవరి 6న జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని సి ఐ టి యు నాయకులు, కార్మికులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 6 న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆప్కాస్ సంస్థను రద్దు పరచి ఆ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలను ప్రవేశపెడతామని నిర్ణయించడంతో ఆప్కాస్ లో ఉన్న పొరుగు సేవల కార్మికులందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొన్నదని, ఆప్కాస్ ను రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ రంగంలోకి వస్తుందని, ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతుందని,పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఆప్కాస్ ఏర్పాటు కాకముందు మున్సిపాలిటీ రంగంలో ప్రతి సెక్షన్ కి దళారీ వ్యవస్థ కొనసాగేదని, జీత భత్యాల చెల్లింపు దళారీల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండేదని, ప్రతి నెల జీతాలు చెల్లించేవారు కాదని,ఐదు నుండి ఆరు నెలలు జీతాలు బకాయిలు పెట్టేవారని,జీతాలలో కూడా పెద్ద ఎత్తున కోతలు విధించి కార్మికులను దగా చేసేవారని, కార్మికుల బ్యాంకు పాస్ పుస్తకాలు కూడా ప్రైవేట్ ఏజెన్సీ నిర్వాహకుల దగ్గరే పెట్టుకుని కార్మికులను వేధించేవారని, ఆప్కాస్ వ్యవస్థ ఏర్పాటు వల్ల వీటన్నిటికీ చెల్లు చీటీ జరిగిందని, గత వైసిపి ప్రభుత్వం దళారీ వ్యవస్థను రద్దుచేసి, దళారీ వ్యవస్థ స్థానంలో ప్రభుత్వమే మధ్యవర్తి పాత్ర పోషించే ఆప్కాస్ వ్యవస్థను తెచ్చిపెట్టింది.తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుచేసి ఒప్పంద కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తుందని కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని,కానీ ఫిబ్రవరి 6 న జరిగిన మంత్రివర్గ సమావేశం అందుకు భరోసా ఇవ్వకపోగా ఆప్కాస్ సంస్థను రద్దుచేసి తిరిగి దళారీ వ్యవస్థను తెచ్చిపెడుతుందనే ప్రచారం జరగటం తీవ్ర విచారకరమని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి -సమాన వేతనం,శాశ్వత స్వభావం కలిగిన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ పారిశుద్ధ్య విభాగాలకు చెందిన ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని అలా కాకుండా కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి అవసరమైతే రాష్ట్రవ్యాప్త సమ్మెను కూడా నిర్వహించేందుకు వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కే సుబ్బరాయుడు, జి హరి కృష్ణ, ఎస్ కే ఇమాంసా,చెన్నకేశవులు, పి శ్రీను, శేఖర్, అల్లూరయ్య, డి చెన్నయ్య, కనకయ్య, ఎం శ్రీను, వెంకటయ్య, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.



## సి యం చంద్రబాబు నాయుడు కు స్వాగతం పలికిన నూకసాని బాలాజీ

అగ్ని న్యూస్,పర్చూరు (ఏప్రిల్ 01):నియోజక వర్గంలోని చిన్న గంజాం మండలంలోని కొత్త గొల్లపల్లి గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం కోసం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ హెలిప్యాడ్ వద్ద కలిసి స్వాగతం పలికారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ పంపిణీ చేసిన కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్1): పట్టణంలో 33 వ వార్డు నందు మంగళవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సచివాలయం సిబ్బంది తో కలిసి ఆ వార్డు కౌన్సిలర్ నాలికొండయ్య యాదవ్ పెన్షన్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీఏ కూటమి సంక్షేమానికి పెద్దపీట వేసిందని అధికారం చేపట్టిన 7 నెలల్లోనే అసంఖ్యాకమైన సంక్షేమ కార్యక్రమాలతో ముందడుగు వేస్తోందని అన్నారు. వృద్ధాప్య పెన్షన్ ను రూ 3 వేల నుంచి రూ 4వేలకు, దివ్యాంగుల పెన్షన్ ను రెట్టింపు చేసి రూ 6 వేలు చెల్లిస్తోందన్నారు. అలాగే దీపం -2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తోందని, త్వరలో మెగా డీఎస్సీ ని ప్రకటించి నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపనుందని అన్నారు. గీత కార్మికులకు 10% మద్యం షాపులను కేటాయించడం, అర్చకుల వేతనాన్ని రూ 10 వేల నుంచి రూ 15 వేలకు పెంచడం,దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాలకు రూ 5 వేల నుంచి రూ 10 వేలకు పెంచిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ని రద్దు చేసి, ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తుందని, డ్వాక్రాకు వడ్డీ లేని రుణాల పరిమితిని రూ 10 లక్షల కు పెంచిందన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టి, రూ 5 లకే భోజనాన్ని అందిస్తూ అన్నా క్యాంటీన్లను నిర్వహిస్తోందనీ ఇలా అసంఖ్యాకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు పొందుతోందని అన్నారు.

## తంగిరాలపల్లిలోఎన్ టి ఆర్ భరోసా సామాజిక పించన్ పంపిణీ కార్యక్రమం



అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఏప్రిల్ 01): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఏరిక్షన్ బాబు సూచనలతో పెద్ద అరవీడు మండలం తంగిరాల పల్లి గ్రామ పంచాయతీ లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల అబ్రహం, గ్రామ పార్టీ అధ్యక్షులు తోకల యల్లయ్య,లింగాల వినోద్, సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ ఆఫీసర్ జి.రాజశేఖర్, మహిళా పోలీసు యం.ధనలక్ష్మితో కలిసి ఉదయం 6 గంటల నుండి ఇంటింటికీ తిరిగి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి.చెర్లోపల్లి లో పెన్షన్ లు పంపిణీ చేసిన సర్పంచ్ శ్రీనివాసరెడ్డి



అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఏప్రిల్ 01):

మండలం లోని బి.చెర్లోపల్లి సచివాలయం నందు వితంతువులకు, వృద్ధులకు గ్రామ సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఫించన్ పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు నాయకత్వంలో మండలం అన్ని రంగాలలో ముందంజలో ఉందని,భవిష్యత్తులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తారని ఆయన తెలియజేశారు .ఈ కార్యక్రమం లో చెర్లోపల్లి సచివాలయం పంచాయతీ కార్యదర్శి జి. భాగ్యలక్ష్మి , వెల్ఫేర్ అసిస్టెంట్ అయ్యప్ప, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్టీ జంగాల కాలనీ సందర్శించిన బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 01): పట్టణం లోని పూల సుబ్బయ్య కాలనీ ఏరియా ఎస్టీ జంగాల కాలనీని మంగళవారం బిజెపి నాయకులు సందర్శించారు. బిజెపి మహిళా నాయకులు జి అల్లూరమ్మ ,అంబడిపూడి నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు పాల్గొని,వారి సమస్యలను తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ టి లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను వివరించి మీ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఎల్లవేళలా మా బిజెపి నాయకులు అందుబాటులో ఉంటారని హామి ఇచ్చారు. దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి ఎస్టీలకు కేటాయించి ఎన్డీఏ పెద్దలు చరిత్ర సృష్టించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జి సతీష్, మర్రిపూడి రామకృష్ణ, గురుమూర్తి, డి కాసిం, అల్లూరయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# రైతులు రీ సర్వే ని సద్వినియోగం చేసుకోవాలి







– తహసీల్దార్ యూ విజయ భాస్కర్

అగ్ని న్యూస్,తర్లుపాడు (ఏప్రిల్ 01): మండలం లోని చెన్నారెడ్డి పల్లి గ్రామ ఇలాకా లో గల రెవిన్యూ భూ రీ సర్వే పై తహసీల్దార్ యూ విజయ భాస్కర్ రీ సర్వే అవగాహన ర్యాలీ ని మంగళవారం చెన్నారెడ్డిపల్లి గ్రామం లో నిర్వహించారు. అనంతరం చెన్నారెడ్డిపల్లి గ్రామ సచివాలయం లో రీ సర్వే పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి భూ యజమానులు రీ సర్వే ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుధవారం నుండి ప్రతి రైతుకు దశల వారీగా నోటీసులు ఇచ్చి రీ సర్వే చేస్తామని, వివాదం లో ఉన్న కోర్టు లో ఉన్న భూములను డిస్ప్యూట్ లో ఉంచటం జరుగుతుంది అని అన్నారు.మొత్తం 3651 ఎకరాల భూమి కలదని 365 సర్వే నంబర్లు కలవని అందులో ప్రభుత్వ భూమి 1385.63 ఎకరాలు, పట్టా భూమి 2150 ఎకరాల భూమి కి రీసర్వే కలదని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు కుందురు సత్యనారాయణ రెడ్డి, కోటపాటి వెంకటరెడ్డి, అరికట్ల వెంకటేశ్వర రెడ్డి,మండల సర్వేయర్ శ్రీవాణి,వి ఆర్ ఓ శివకాసి, మల్లిఖార్జున, సర్వేయర్లు ఎర్వ మస్తాన్, బీసా మణిక్రిష్ణ, గోలమారి రవీంద్ర రెడ్డి, టి వెంకటరెడ్డి, టి వెంకటరెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎటిఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డు



ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30 వ తేదీతో ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ ఏపీ సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించిఅన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు. గత ప్రభుత్వం లా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.






# దేవాలయానికి మైక్ సెట్ వితరణ



అగ్ని న్యూస్,సియస్ పురం (ఏప్రిల్ 01):

చంద్ర శేఖర పురం మండలం అయ్యలూరి పల్లి గ్రామం పంచాయతీ పరిధిలో గల దివ్య క్షేత్రం శ్రి శ్రీ దేవీ భూదేవి సమేత తిరుమల నాద స్వామి వారి ఆలయం కి హైందవ సాంప్రదాయంలో నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సరం చైత్రమాసం గుంత చెనంపల్లి గ్రామం వాస్తవ్యులు తోట శ్రీరాములు ధర్మ పత్ని రమణమ్మ, పుత్రుడు తోట రమేష్ ధర్మ పత్ని వెంకట కుమారి కుటుంబ సభ్యులు సుమారు 20 వేల రూపాయల చేసే మైక్ సెట్ సౌండ్ బాక్స్ స్వామి సేవకుడు రామమూర్తి కి అందచేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి లీలలు అనంతం రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో నుండి భక్తులని స్వామి వారి సన్నిధానానికి తెప్పించుకుంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంజినీర్ పాండియన్, మనోజ్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)